ChimataMusic.com
Patha Patala Parnasala

# వేయిదీపాలు నాలోన వెలిగితే.. అది ఏ రూపం.. నీ ప్రతిరూపం

చిత్రం: జీవితనౌక (1977)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

వేయిదీపాలు నాలోన వెలిగితే.. అది ఏ రూపం.. నీ ప్రతిరూపం

కోటిరాగాలు నా గొంతు పలికితే.. అది ఏ రాగం.. ఆ అనురాగం

చరణం 1:

ఈ చీకటి కన్నుల వాకిలిలో.. వెలుగుల ముగ్గులు వేసేదెపుడో..

ఆ వెలుగుల మంగళ వేదికపై.. నా వేణులోలుని చూసేదెపుడో

చూడలేని నీ కన్నులకు.. ఎదురుచూపైనా ఉందొకటి

చూడగలిగిన నా కన్నులకు.. చుట్టూ ఉన్నది పెనుచీకటి

వేయిదీపాలు నాలోన వెలిగితే.. ఏ రూపం.. నీ ప్రతిరూపం

కోటిరాగాలు నా గొంతు పలికితే.. ఏ రాగం.. ఆ అనురాగం

చరణం 2:

సుడివడిపోయే జీవితనౌక.. కడలి తీరం చేరేదెపుడో

కలగా తోచే ఆశారేఖ.. నిజమై ఎదురై నిలిచేదెపుడో

వేచివున్న నీ హృదయంలో.. రేపటి ఉదయం మెరిసింది

వేగిపోయే నా గుండెలో.. గతమే స్మృతిగా మిగిలింది

వేయిదీపాలు నాలోన వెలిగితే.. ఏ రూపం.. నీ ప్రతిరూపం

కోటిరాగాలు నా గొంతు పలికితే.. ఏ రాగం.. ఆ అనురాగం